కృష్ణమ్మ పరవళ్లు....
అమరేశ్వరుని ఆశీస్సులు


అమరేశ్వరస్వామి గాలిగోపురం

నియోజకవర్గ ముఖచిత్రం – పెదకూరపాడు

పెదకూరపాడు: పెదకూరపాడు నియోజకవర్గం పూర్తిగా వ్యావసాయ ఆధారిత ప్రాంతం.. కృష్ణమ్మ ఒడ్డున అమరేశ్వరుని ఆశీస్సులతో విరాజిల్లుతున్న నియోజక వర్గం పెదకూరపాడు. పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపున్న అమరావతి ఈ నియోజక వర్గంలోనే ఉంది. శైవ, బౌద్ధక్షేత్రంలో క్రీ.పూ. మూడో శతాబ్దంలో మౌర్య వంశస్థుడైన అశోక చక్రవర్తి కాలంలో బౌద్ధ భిక్షువులు ధర్మ ప్రచార నిమిత్తం అమరావతికి రావడంతో ఇచ్చట బౌద్ధం విస్తృతికి నాంది పలికింది.వ్యవసాయపరంగా చూస్తే..నియోజకవర్గ ప్రజలకే ఇదే జీవనాడి. మిర్చి , పత్తి పంటలు అంతర్జాతీయ విపణిలో పోటీ పడుతున్నది ఇక్కడి నుంచే.

నియోజకవర్గ స్వరూపం......
స్వాతంత్ర్యానంతరం 1952 వ సంవత్సరంలో సాధారణ ఎన్నికలు జరిగాయి. అప్పట్లో పెదకూరపాడు గ్రామం మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో– విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో ఉండేది. 1953లో నియోజక వర్గాల మార్పులు, చేర్పులలో పెదకూరపాడుకు నియోజకవర్గ హోదా దక్కింది. గుంటూరు పార్లమెంట్ నియోజక వర్గంలో భాగమైంది. నియోజకవర్గ పరిధిలో పెదకూరపాడు, క్రోసూరు, బెల్లంకొండ, అచ్చంపేట మండలాలతో పాటు అమరావతి మండలంలోని 9 గ్రామాలను చేర్చారు. రాజుపాలెం .నకరికల్లు మండలాలనుంచి ఈ తొమ్మిది గ్రామాలు చేర్చారు.


వ్యవస్థాయ పరిస్థితులు.....
పెదకూరపాడు నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ ఆధారితం. 2000 సంవత్సరం తరువాత చివరి వరకు నాగర్జున సాగర్ నుంచి ఆశించిన స్థాయిలో సాగునీరందని పరిస్థితి తలెత్తింది. ఆ ప్రాంత రైతుల విజ్ఞప్తి మేరకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2004లో ఒకేసారి నియోజకవర్గంలో 16 ఎత్తిపోతల పథకాలను రూ.229 కొట్ల నిధులతో ప్రారంభించారు. దీంతో ఆయా గ్రామాలకు కృష్ణా నదిపై ఉన్న ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు అందుతుంది.


పెదకూరపాడు ముఖ చిత్రం

- పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా పేరొందిన అమరావతి
- ప్రథమ ఆరామ క్షేత్రం..అమరేశ్వరుని ఆలయం
- వాణిజ్య పంటలకు పేరొందిన పెదకూరపాడు నియోజకవర్గం
- బౌద్ధ, జైన మతాల ఆనవాళ్లు

బౌద్ధం నడయాడిన నేలగా ఈ నియోజక వర్గానికి పేరుంది. పురావస్తుశాఖ ఆధ్వర్యంలో వెలుగుచూసిన ఆధారాల మేరకు ఇక్కడ కొన్నింటిని భద్రపరిచారు. వాటిలో ముఖ్యమైనవి..

1. పురావస్తు శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న మ్యూజియం
2 మహాస్థూపం
3 జైనదేవాలయం
4 ధ్యానబుద్ధ విగ్రహం
5 మహాస్థూపం నమూనా
6 అమరేశ్వరాలయం
7 అమరేశ్వరాలయ గాలిగోపురం


పెదకూరపాడు నియోజకవర్గ మ్యాప్

ఐదేళ్లలో సంక్షేమాభివృద్ధి జరిగిన తీరిదీ...
2019 జూన్ నుంచి 2023 జూన్ వరకు నియోజకవర్గంలో ప్రత్యక్ష, పరోక్ష పద్ధతిలో సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను చూస్తే..

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి(కోట్లలో)
వైఎస్సార్ పెన్షన్ కానుక	41429	466.07
రైతుభరోసా	41722	225
జగనన్న ఇళ్ల నిర్మాణం	9251	166.51
జగనన్న ఇళ్ల స్థలాలు	13160	82.52
జగనన్న అమ్మ ఒడి	27720	116.42
వైఎస్సార్ ఆసరా	39144	90.48
వైఎస్సార్ చేయూత	15214	85.57
జగనన్న విద్యా దీవెన	15552	37.35
వైఎస్సార్ ఆరగ్యో శ్రీ	4687	18.41
జగనన్న వసతి దీవెన	8918	10.49
జగనన్న విద్యా కానుక	23460	11.26
జగనన్న విదేశీ విద్యా దీవెన	5	0.17
వైఎస్సార్ భీమా పథకం	573	9.13
జగనన్న సున్నా వడ్డీ	52183	5.72
ఈబీసీనేస్తం	4122	6.18
కాపునేస్తం	2339	5.68
వైఎస్సార్ చేదోడు	2476	7.42
సున్నా వడ్డీ పంట రుణాలు	10196	3.68
పంట నష్టం	4457	3.38
ముఖ్యమంత్రి సహాయనిధి	716	5.18
వాహన మిత్ర	1021	2.28
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	2140	1.69
పాస్టర్లు	183	0.91
అర్చకులు	168	0.84
ఇమామ్‌లు	13	0.64
నేతన్న నేస్తం	19	0.76
లా నేస్తం	7	0.42
మత్స్యకార భరోసా	2	0.4
జగనన్న తోడు	3816	0.18
ట్యాబ్‌లు (ఎనిమిదో తరగతి విద్యార్థులు)	2372	7.59
అభివృద్ధి పనులు		.655.06

ఓటర్ల వివరాలు
పెదకూరపాడు నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లు **2,32,604**

నియోజకవర్గం జనాభా **3.23** లక్షలు (సుమారుగా)

పురుషులు **1,13,398** | స్త్రీలు **1,19,039**



సంవత్సరం	విజేత (పార్టీ)	ప్రత్యర్థి (పార్టీ)	ఆధిక్యత
1952	గణపా రామస్వామి రెడ్డి (కేఎల్ పీ)	దర్శి లక్ష్మయ్య(సీపీఐ)	6,199
1962	గణపా రామస్వామిరెడ్డి (ఇందిరా కాంగ్రెస్)	పుతుంబాక వెంకటపతి (సీపీఐ)	2276
1967	గణపారామస్వామిరెడ్డి	పుతుంబాక వెంకటపతి	20579
1972	గణపారామస్వామిరెడ్డి (స్వతంత్రుడు)	షేక్ ఫాతిముస్నీసా (ఇందిరా కాంగ్రెస్)	16520
1978	గణపారామస్వామిరెడ్డి (ఇందిరా కాంగ్రెస్)	షేక్ ఫాతిముస్నీసా బేగం (జనతాపార్టీ)	3295
1983	అల్లంశెట్టి విశ్వేశ్వరరావు (టీడీపీ)	గణపా రామస్వామిరెడ్డి (కాంగ్రెస్)	21018
1985	కాసరనేని సదాశివరావు (టీడీపీ)	షేక్ మహబూబ్ (కాంగ్రెస్)	7829
1989	కన్నా లక్ష్మీనారాయణ (కాంగ్రెస్)	కసరనేని సాదశివరావు (టీడీపీ)	11982
1994	కన్నా లక్ష్మీనారాయణ (కాంగ్రెస్)	వెన్నా సాంబశివారెడ్డి (టీడీపీ)	12,122
1999	కన్నా లక్ష్మీనారాయణ (కాంగ్రెస్)	వెన్నా సాంబశివారెడ్డి (టీడీపీ)	2828
2004	కన్నా లక్ష్మీనారయణ (కాంగ్రెస్)	దొడ్డపనేని రేవతి (టీడీపీ)	22121
2009	కొమ్మాలపాటి శ్రీధర్ (టీడీపీ)	షేక్ నూర్జహాన్ (కాంగ్రెస్)	9878
2014	కొమ్మాలపాటి శ్రీధర్ (టీడీపీ)	బొల్లా బ్రహ్మనాయుడు (వైఎస్సార్ సీపీ)	9196
2019	నంబూరు శంకరరావు (వైఎస్సార్ సీపీ)	కొమ్మాలపాటి శ్రీధర్ (టీడీపీ)	14104

అమరావతి.. పర్యాటక ఖ్యాతి

పర్యాటక రంగంలో గుంటూరు జిల్లాకు అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టిన పట్టణం అమరావతి. ఈ శైవ, బౌద్ధక్షేత్రంలో క్రీ.పూ. మూడో శతాబ్దంలో మౌర్య వంశస్థుడైన అశోక చక్రవర్తి కాలంలో బౌద్ధ భిక్షువులు ధర్మ ప్రచార నిమిత్తం అమరావతికి వచ్చారు. ఈ ప్రాంతంలో సంచరించారు. బౌద్ధమత విస్తరణకు నాందీ ప్రస్తావన జరిగింది. అలాగే మహదేవభిక్షువు సంఘ రక్షితుడు శ్రీలంక దేశానికి వెళుతూ అమరావతిని సందర్శించి, మహా స్థూప నిర్మాణానికి అంకురార్పణ చేశారు. నాటి నుంచి ఉత్తర భారతదేశానికి అమరావతికి సంబంధ బాంధవ్యాలు ఏర్పడ్డాయి. క్రీ.పూ. రెండో శతాబ్దంలో శాతవాహన చక్రవర్తులు అమరావతిని రాజధానిగా చేసుకుని తమ సామ్రాజ్యాన్ని స్థాపించుకొని ఆంధ్ర ప్రాంతం మొత్తాన్ని పాలించారు. వీరి కాలంలో రోమ్ దేశస్తులు వర్తక, వాణిజ్యాలు ఈప్రాంతంలో నిర్వహించటంతో, ఇరుప్రాంతాల సంస్కృతీ, సాంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పడింది. క్రీ.పూ. ఏడో శతాబ్దంలో ప్రసిద్ధ చైనా యాత్రికుడు హుయాన్ త్సాంగ్ వ్యయ ప్రయాసలకోర్చి శ్రీధాన్యకటకం (అమరావతి)పై మక్కువతో ఏడాది గడిపాడు.


పులిచింతల ప్రాజెక్టు

మహాస్తూపం వైభవాన్ని, ఆనాటి ఆహారపు అలవాట్లు, ఆర్థిక, సాంఘిక పరిస్థితులు జీవన విధానాన్ని తన గ్రంథంలో అక్షరీకరించాడు. తద్వారా చైనా దేశస్తులకు అమరావతి క్షేత్రం దగ్గరయ్యింది. క్రీ.శ. 18వ శతాబ్దంలో బ్రిటన్‌కు చెందిన కల్నల్ కొలెన్ మెకంజీ అమరావతి పట్టణాన్ని సందర్శించి, మహాస్థూపం గత చరిత్రను తెలుసుకుని, మహాస్థూపం ప్రాశస్త్యాన్ని తన రచనల ద్వారా తెలియజేశాడు. 2006 జనవరిలో బౌద్ధగురువు దలైలామా ఆధ్వర్యంలో నిర్వహించిన కాలచక్ర మహోత్సవాలకు టిబెట్, భూటాన్, జపాన్, శ్రీలంక దేశాలతోపాటు యూరప్ దేశాల నుంచి కూడా సుమారు రెండు లక్షల మంది యాత్రికులు అమరావతిని సందర్శించారు. అంతర్జాతీయంగా అమరావతికి ఈస్థాయి పేరు ప్రఖ్యాతలు రావటానికి ఇదో ప్రధాన కారణం.

క్లుప్తంగా

జనసేనకు గుడ్ బై
సత్తెనపల్లి: రాజుపాలెం మండలం నెమలిపురి గ్రామానికి చెందిన జనసేన కార్యకర్తలు ఆ పార్టీని వీడారు. జల వనరుల శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు సమక్షంలో శనివారం పార్టీలోకి చేరారు. మాదాసు వెంకటేశ్వర్లు, మాదాసు శ్రీనివాసరావులు పార్టీలో చేరినవారిలో ఉన్నారు. వారికి కండువాను కప్పి మంత్రి అంబటి రాంబాబు సాదరంగా ఆహ్వా నించారు. పార్టీ నాయకులు పక్కాల సూరిబాబు, ధూళిపాళ్ల ది ఆంధ్ర బ్యాంక్ రైతు సేవా సహకార సంఘం మాజీ చైర్మన్ తోట లక్ష్మీనారాయణ, డాక్టర్ మక్కెన అచ్చయ్య, చిలుకా జైపాల్, పసుపులేటి రామాంజనేయులు, తదితరులున్నారు.

నేడు ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం
సత్తెనపల్లి: ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట గోసంరక్షణ శాల కళ్యాణ మండపంలో ఆదివారం జరగనుంది. సాయంత్రం ఏడు గంటలకు జరిగే కార్యక్రమానికి మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట వై సీపీ ఎంపీ అభ్యర్థి పి. అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరవుతారు. విశిష్ట అతిథులుగా పర్యావరణాభివృద్ధి కార్పొరేషన్, చైర్మన్ గుబ్బా చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి హాజరవుతారని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు తెలిపారు. ఆర్యవైశ్యులంతా హాజరై ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

త్యాగరాయ స్వామి జన్మదిన వేడుకలు
సత్తెనపల్లి: పట్టణంలోని నాయి బ్రాహ్మణ త్యాగరాయ మందిరంలో త్యాగరాయ స్వామి జన్మదిన వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా త్యాగరాయ స్వామికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికే ఓటేద్దాం
కాకుమాను: ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గుర్తు ఫ్యానుకు ఓటు వేయాలని పార్టీ పెదనందిపాడు మండల కన్వీనర్ షేక్ ఖాసీం పీర కోరారు. పెదనందిపాడులోని 10, 11 వార్డులలో శనివారం రాత్రిఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ దాసరి పద్మారావు,ఉప సర్పంచ్ దివి రాంబాబు,జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు చెరుకూరి సాంబశివరావు,సాయిబాబు,షేక్ మస్తాన్ వలి,మండల ఉపాధ్యక్షురాలు షేక్ ఖాసింబీ,మాజీ సొసైటి చైర్మన్ దివి నాగయ్య,జేసీఎస్ మండల కన్వీనర్ మేడిద రవి కుమార్,గేరా గణేష్,అల్లడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ కార్యకర్తలు

పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు సమక్షంలో చేరిక

అమరావతి: లేమల్లె గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు కార్యక్రమంలో ఉగ్గం యలందయ్య, శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన టీడీపీ కార్యకర్తలతో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

వైఎస్సార్ సీపీలోకి 20 కుటుంబాలు
బెల్లంకొండ: వన్నాయపాలెం, బెల్లంకొండకు చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు శనివారం ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వన్నాయపాలేనికి చెందిన కాంగ్రెస్, టీడీపీ నాయకులుతో పాటు ఇటీవల వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సమక్షంలో టీడీపీలో చేరినవారు తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరారు. మేకల శ్రీనివాసరావు, గుదె బ్రహ్మయ్య, కుడుమల అంకారావు, దేవండ్ల సాంబశివరావు, యడవల్లి ఆంజనేయులు, కొమ్మువరపు ప్రభుదాసులు చేరారు. అలాగే బెల్లంకొండ టీడీపీ కార్యకర్తలు కుందుర్తి పవన్, కందుల వెంకటేశ్ యాదవ్, బాజీ, కందుల సాయి, వేణు, కుందుర్తి దుర్గ, ముసుగు తిరుపతిరావులు వారి కుటుంబాలతో పార్టీలో చేరారు. మొత్తం 20కుటుంబాల వారికి ఎంపీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అహ్మద్‌పాషా తదితరులు ఉన్నారు.


పార్టీలో చేరిన వారితో మంత్రి అంబటి రాంబాబు

టీడీపి నుంచి వైఎస్సార్‌సీపిలోకి మంత్రి అంబటి సమక్షంలో చేరిక
నకరికల్లు: కుంకలగుంట గ్రామానికి చెందిన పలువురు టీడీపి నుంచి వైఎస్సార్‌సీపిలో చేరారు. వీరంతా మంత్రి అంబటి రాంబాబు సమక్షంలో చేరారు. షేక్. ఎం.డి.మస్తాన్, షేక్.జాని, పద్మ నారాయణ, షేక్ ఫరీద్‌లు వైఎస్సార్‌సీపి బాటపట్టారు.

మోసాల బాబుకు ఓటుతో బుద్ధి చెబుదాం

సత్తెనపల్లి: కుట్రలు, కుతంత్రాలతో అధికారంలోకి రావాలనుకుంటున్న చంద్రబాబుకు ఓటుతోనే బుద్ధి చెబుమని మంత్రి అంబటి రాంబాబు సతీమణి అంబటి విజయలక్ష్మి కోరారు. పట్టణంలోని 13 వ వార్డులో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. వార్డు కౌన్సిలర్ బండి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రచారంసాగింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హసంతి, మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, స్థానిక నాయకులు బండి మల్లి ఖార్జున రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, కొణతం స్వాతి, గంగారపు అనూష, పద్మ, మహిళా నేతలు, తదితరులు పాల్గొన్నారు.


13వ వార్డులో ప్రచారంలో మంత్రి సతీమణి అంబటి విజయలక్ష్మి

2019 ఫలితాలే పునరావృతం

క్రోసూరులో నంబూరు వసంత కుమారి ఎన్నికల ప్రచారం
క్రోసూరు: ఈ ఎన్నికల్లోనూ 2019 ఫలితాలు పునరావృతమవడం ఖాయమని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంత కుమారి అన్నారు. క్రోసూరు లో శనివారం కుమార్తె తులసిరమాతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరిగే పోలింగ్ లో ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి విజయం అందించాలని ఆమె అభ్యర్థించారు.


కోసూరులో ఎన్నికల ప్రచారంలో నంబూరు వసంతుకుమారి, కుమార్తె తులసిరమా

బొడ్డురాయి వార్షికోత్సవంలో మంత్రి అంబటి
ముప్పాళ్ళ: మండల కేంద్రమైన ముప్పాళ్ళలో బొడ్డురాయి వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంటు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డా.పీ.అనిల్‌కుమార్‌యాదవ్‌లు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా బొడ్డురాయి వద్ద ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.స్థానిక యాదవసంఘం సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్‌కు గొర్రెపిల్లను బహూకరించారు. అనంతరం ఇరువురిని ఘనంగా సన్మానించారు.

గెలిచేది.. నిలిచేది మేమే

నంబూరు శంకరరావు ధీమా

పెదకూరపాడు: ఈ ఎన్నికల్లో గెలిచేదీ..నిలిచేదీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయే నని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ధీమా వ్యక్తం చేశారు. టీడీపీకి పట్టున్న గారపాడులో శనివారం రాత్రి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత, మహిళలు ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు హారతులు పట్టి స్వాగతం పలికారు. అనంతరం నంబూరు మాట్లాడుతూ గత ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసిన గారపాడు గ్రామంలో రూ. 18 కోట్లతో సంక్షేమం, రూ. 7 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మీరు ఓట్లు వేయకపోయినా, మీ కోసం నేను, సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పార్టీల కతీతంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని వివరించారు. అనంతరం పాటిబండ్ల గ్రామంలో ప్రచారం నిర్వహించగా నంబూరు శంకరరావుకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.


గారపాడులో జెడ్పీటీసీ స్వర్ణకుమారితో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్
సత్తెనపల్లి: ఎన్నికల విధుల్లో భాగస్వామ్యమయ్యే అధికారులు, సిబ్బందికి ఈ నెల 5, 6, 7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని సత్తెనపల్లి రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ వి. మురళీకృష్ణ తెలిపారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఉంటుందన్నారు. ఎన్నికల విధుల్లో 1,916 మంది ఉద్యోగులు ఉన్నారన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ ఉంటుందన్నారు. ఈ నెల 5న పీఓలు, ఏపీవోలు, మైక్రో అబ్జర్వర్లు, 6న ఆరోగ్య, రవాణా, వీడియో గ్రాఫర్లు, డ్రైవర్లు, అటెండర్లు, ఇతరులు, 7న పోలీసులు, ఉద్యోగులు ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉన్న వారు వినియోగించుకోవచ్చునని ఆర్డీఓ వివరించారు.

8 నుంచి హోం వోటింగ్...
నియోజకవర్గంలో 85 ఏళ్ల దాటిన వయోవృద్ధులు, 40 శాతం అంగవైకల్యం పైబడిన వారికి ఈ నెల 8, 9 తేదీల్లో ఇంటివద్దే ఓటింగ్ నిర్వహిస్తామని ఆర్వో తెలిపారు. 263 మంది ఈ తరహా ఓటింగ్ లో పాల్గొంటారని తెలిపారు.ఓటింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

పింఛన్ ..మొక్కుతా బాంచన్
క్రోసూరు: పింఛన్ కష్టా లు నాలుగోరోజూ పునరావృతమయ్యాయి. మండుటెండల్లో వృద్ధు లు, దివ్యాంగులు బ్యాంకు వద్ద పడిగాపులు కాసిన తీరు వర్ణనాతీతం. శనివారం క్రోసూరు ఎస్‌బీఐ బీసీ పాయింట్ వద్ద పింఛన్ల తీసుకునేందుకు వృద్ధులు, మహిళలు బారులుతీయగా ,ఎస్‌బీఐ బ్యాంకు కూడా పింఛన్‌దారులతో కిటకిటలాడింది.



టీడీపీకి బీసీలపై చిత్తశుద్ధి లేదు
క్రోసూరు: తెలుగుదేశం పార్టీ కి బీసీలపై చిత్తశుద్ధి లేదని బీసీ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రోసూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఇంటూరి బాజ్జీ నందా, కుమ్మరి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపల్లి లలిత్ ప్రజాపతి మాట్లాడారు. జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించే అర్హత టీడీపీకి లేదని మండిపడ్డారు. బీసీలకు ద్రోహం చేసిన టీడీపీలో చేరడం ద్వారా జంగా కృష్ణమూర్తి పెద్ద తప్పుచేశారని వారన్నారు. నరసా రావుపేట పార్లమెంట్ సీటును బీసీలకే కేటాయిస్తానని చెప్పిన సీఎం జగన్ దాన్ని నిరూపించారన్నారు. పి.అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత బీసీలందరిపై ఉందన్నారు. రజక సంఘం అధ్యక్షులు కోనంకి గుర్నాథరావు, యాదవసంఘం అధ్యక్షుడు మేకల శ్రీనుయాదవ్, మండల బీసీ అధ్యక్షుడు గురుస్వామి పాల్గొన్నారు.

సమష్టిగా మెజారిటీ సాధిద్దాం

మంత్రి అంబటి రాంబాబు

నకరికల్లు : నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేస్తే మెజారిటీ సాధ్యమవుతుందని, ఈసారి గతం కంటే ఆధిక్యతపై అందరూ కన్నేయాలని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని చేజర్లలో మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డితో కలసి శనివారం ఆయన పర్యటించారు. గ్రామసర్పంచ్, ఎంపీటిసి, వార్డు సభ్యులు, కీలకనాయకులను స్వయంగా కలిశారు. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.


చేజర్లలో కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

FORMAT C-1
(for candidate to publish in Newspapers, TV)
Declaration about Criminal Cases
Name and address of the candidate : **AMBATI RAMBABU, S/o. AVSR Anjaneyulu, Door No:4-20-28/2, Siddardha Nagar, Guntur**
Name of Political Party : **Yuvajana Sramika Rythu Congress Party**
(Indipendent Candidates should write "Independent" here
Name of Election Election for mamber of Legislative Assembly of A.P.2024 'Name of Constituency 98, Sattenapalli
I, Ambati Rambabu (name of candidate), a candidate for the above Mentioned election, declare for public Information the following details About my criminal antecedents.

S. No	Pending Criminal Cases			Details about cases or convicting for criminal offences	
	Name of Court	Case No. and Status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of court & date(s) of order(s)	Description of offence(s) punishment imposed
1	I Add_Junior Civil Judge, Sattenapalli	8/2023 of Sattenapalli Town P.S 16.01.2023 Under Investigation	Punishable Under section 5 of Prize Chits & Money Circulations Schemes (Banning Act 1978 r/w 156(3) of Cr.PC. The Complaint alleged that the candidate has print & Adevertise, sell the barned lottery tickets in sattenapalli constituancy for getting wrongful gain	Nil	Ni

Sd/- **AMBATI RAMBABU**

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
(సత్తెనపల్లి, పెదకూరపాడు)
99516 02950
Office mail : sakshigntadvt@gmail.com